సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 16 । జూన్ । 2024 । పేజీలు : 8



## ఐలోని మల్లన్నకు రుద్రాభిషేకం



2 లో




# 'ప్రైవేటు' దోపిడీ

## చదువు కొనాల్సిందేనా!

- యథేచ్ఛగా ఫీజులు
- రాయితీ అడిగితే సీటు లేదంటున్న నిర్వాహకులు
- కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజు మాటు దోపిడి
- విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం
- వసతుల కల్పనలో అధ్వానం

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 15, మేజర్ న్యూస్: పాఠశాలలు పున: ప్రారంభించారంటేనే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన స్టార్ట్ అవుతోంది. పాఠశాలలు ఫీజులు తదితర వివరా లను తెలుసుకు నేందుకు విద్యా సంస్థల కు క్యూ కడుతున్నారు. అప్పు చేసైనా తమ పిల్లలను మంచి పాఠశాలల్లో చదివించేం దుకు తల్లిదండ్రులు అసక్తి చూపుతున్నారు. దీన్ని సొమ్ము చేసుకోవాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలో , గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కాన్సెప్ట్, ఐఐటీ, టెక్నో, ఈ-టెక్నో, స్మార్ట్, టాలెంట్ తదితర ఆకర్షణీయమైన పేర్లతో బోర్డులు పెట్టుకుని దోపిడి చేస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటే సగటు మనిషి ఒళ్లు గుల్ల

మిగతా 2లో..

## మావోయిస్టుల చర్యలను విఫలం చేసిన పోలీసులు

మందుపాతరలు అమరుస్తుండగా డిప్యూటీ దళ కమాండర్, సభ్యుల అరెస్టు

6 లో





## సింగరేణి అధికారుల అత్యుత్సాహం

- నగరంపల్లి నిర్వాసిత రైతులపై జులుం
- పరిహారం చెల్లించకుండానే మట్టి తరలించే ప్రయత్నం
- అడ్డుకున్న బాధిత రైతులు
- పరిహారం చెల్లించాకే పనులు చేయాలని డిమాండ్

2 లో

## ఉమ్మడి జిల్లాలో కలెక్టర్లు బదిలీ

హనుమకొండకు ప్రావీణ్య, వరంగల్‌కు సత్య శారదాదేవి, భూపాలపల్లికి రాహుల్ శర్మ, ములుగుకు దివాకర

2 లో





# ఐలోని మల్లన్నకు రుద్రాభిషేకం



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జూన్ (15): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం భక్తులకు అయినవోలు మల్లన్నగా దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి వారికి శనివారం పురస్కరించుకొని మాససంక్రమణ సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్ర హోమం, గొల్లకేతమ్మ, బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం ఒగ్గు పూజారులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ వేద పండిట్లు గట్టు పురుషోత్తమ శర్మ విక్రాంత్ వినాయక్ జోషి,అర్చక సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల అత్యుత్సాహం

గణపురం జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన నగరంపల్లి రైతుల పట్ల సింగరేణి అధికారులు జులుం ప్రదర్శించారు. రైతులు తిరగబడడంతో సింగరేణి అధికారులు వెనుతిరిగారుపూర్తి వివరాల్లోకి వెళితే 318/4, 318/7, 318/6... 318 బై 26 సర్వే నెంబర్లలోని సుమారు పది ఎకరాలకు సంబంధించిన భూములను రైతుల నుండి సింగరేణి యాజమాన్యం సేకరించడం జరిగింది. సంబంధిత రైతుల పేర్లు పరిహారం జాబితాలో వచ్చినప్పటికీ ఇప్పటివ రకు వారికి డబ్బులు చెల్లించలేదు. అయినప్పటికీ రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా శనివారం సింగరేణి మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెసిబి యంత్రాలను తెచ్చి పరిహారం చెల్లించని భూముల్లో మట్టి తీసే ప్రయత్నం చేశారు. దీంతో సంబంధిత రైతులు సింగరేణి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమకు పరిహారం చెల్లించాకే మట్టిని తీయాలని లేదంటే ఊరుకునే సమస్య లేదని అధికారులను హెచ్చరించా రు. మా భూములను తీసుకొని కలెక్టర్ , ఆర్డిఓను అడగమని దబాయిస్తున్నారని రైతులు అన్నారు.సింగరేణి పిఎన్..డీఎన్ లో పేర్లు లేని వారికి డబ్బులు కొట్టారని భూమి ఉన్నవారికి పరిహారం డబ్బులు కొట్టడం లేదని 320/3 సర్వే నెంబర్ లో పేర్లు లేని వారికి భూములు లేని రైతులకు పరిహారం చెల్లించిన సింగరేణి అధికారులు తమ భూములను తీసుకొని తమకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ రైతుల మాటలు లెక్కచేయకుండా సంబంధిత అధికారులు రైతులపై జులుం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. రైతులు తిరగబడడంతో సింగరేణి అధికారులు సిబ్బంది వెనతిరిగి వెళ్లిపోయారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమకు పరిహారం చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని మా భూముల్లోనికి రానివ్వమని రైతులు అన్నారు.



# ప్రైవేటు దోపిడీ

చేసుకోవాల్సిన పరిస్థితి. రకరకాల పేర్లతో వేలాది రూపాయలు దండుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. చివరకు బయట మార్కెట్ లో సుమారు 2 వేల నుంచి 3 వేల కు లభించే యూనిఫాం , పుస్తకాలను కార్పొరేట్ విద్యా సంస్థలో 10 నుంచి 12 వేల వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నిలువు దొపిడినిచేస్తున్నా అధికారులు చోద్యం చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. జూన్ నెల వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రులను టెన్షన్ పట్టుకుంటోంది. పిల్లల ఫీజుల కోసం అదనంగా అప్పులు చేయాల్సి వస్తోందంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు.

నిబంధనలు మాకు పట్టవు...

కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలను పాతరేస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేసుకుంటున్నారు. పరిమిత మైన అడ్మిషన్లు అంటూ బోర్డులు పెట్టి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అర్భాటపు ప్రకటనలు నమ్మి తల్లిదండ్రులు ముందుగానే అడ్మిషన్లు చేయిం చారు. పేరుకే కార్పొరేట్ విద్యా సంస్థలుగాని అక్కడ వాస్తవ పరిస్థితి చూస్తే వసతులు ఘోరంగా ఉంటున్నాయని, చాలా కార్పొరేట్ పాఠశాలలు ఇరకు భవనాల్లో నడుపుతున్నారని విద్యార్థి సంఘాల నేతలు పేర్కొంటున్నారు. వాటికి క్రీడా మైదానాలు కనిపించవు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మరుగుదొడ్లు ఉండవు. చాలా తక్కువ సంఖ్యలో ఉంటుండడంతో బాలికల ఆగచాట్లు దేవుడికెరక. పైగా పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫారం, స్టేషనరీ తదితరాల ను విక్రయిస్తున్నారు. ఫీజుతో సంబంధం లేకుండా వీటికి అదనంగా వసూలు చేస్తున్నారు.

**ఇష్టారాజ్యంగా....**వాస్తవానికి బీఈడి, ఎంఈడి చదివిన ఉపాధ్యాయులతోనే పాఠశాలల్లో బోధించాల్సిఉంది. అయితే కొన్ని పాఠశాలల్లో నలుగురైదుగురు క్వాలిఫైడ్ ఉపాధ్యాయులనే తీసుకుంటున్నారు. తదుపరి డిగ్రి, బీటెక్ చదివిన వారితో బోధన సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్నా విద్యా శాఖ అధికారులు చోద్యం చూస్తు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.ఇప్పటికైనా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న ఫీజు దొపిడి, నిబంధనల ఉల్లంఘన పై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## సోలార్ పవర్ సిస్టమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జూన్ 15 మేజర్ న్యూస్ : సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనంపై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమ్ ను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల విద్యుత్ బిల్లు జీరో చేసేందుకు విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నయంగా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేడు విద్యుత్ వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో సోలార్ విద్యుత్తు ఏర్పాటు అవసరత చాలా ఉందని తెలిపారు. టి.ఎస్ రేడ్ కో సంస్థ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో రూ. 65 లక్షల తో 100 కిలో వాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు



చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగాన్ని బట్టి అదనంగా మరో రెండు వందల కిలో వాట్ల సోలార్ పవర్ పానెల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగులు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని అనసరంగా లైట్లు, ఫ్యాన్స్ వేయొద్దని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెడ్ కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ.మల్హూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కూడా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే

### కూడా కార్యాలయంలో బాధ్యత స్వీకరణ



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 15, మేజర్ న్యూస్: కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ( కూడా )వైస్ చైర్మన్ గా అశ్విని తానాజీ వాకడే శనివారం కుడా కార్యాలయంలో పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూడాకు కు చెందిన ఉన్నతాధికారులు వైస్ చైర్మన్ కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బల్దియా కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో కుడా వైస్ చైర్మన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.

## ఉమ్మడి జిల్లాలో కలెక్టర్లు బదిలీ

### హనుమకొండకు ప్రావీణ్య, వరంగల్‌కు సత్య శారదాదేవి, భూపాలపల్లికి రాహుల్ శర్మ, ములుగు కు దివాకర

హనుమకొండ,వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లా ప్రతినిధులు, జూన్ 13, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా 20 ఐపిఎస్ లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నలుగురు కలెక్టర్ లకు స్థాన చలనం కలిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పి. ప్రావీణ్య ను హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. హనుమకొండ జిల్లా గా విధులు నిర్వహిం చిన సిక్తా పట్నాయక్ ను నారాయణ పేట కలెక్టర్ గా బదిలీ చేశారు. వికారాబాద్ అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాహుల్ శర్మ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా , జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ ను ములుగు జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. సత్యశారదా దేవిని వరంగల్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. 2015 క్యాడర్ కు చెందిన సత్య శారదాదేవి వరంగల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన భవేశ్ మిశ్రా, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

# స్టేట్‌లో గీసుగొండ ప్రగతిమండల సమాఖ్య భేష్

## 680 మహిళ సంఘం గ్రూపులకు 53 కోట్ల రుణాలు

## అభినందించిన మంత్రి సీతక్క




గీసుగొండ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య): 2023-24 ఆర్థిక సంవత్సరంలో గీసుగొండ ప్రగతి మండల సమాఖ్య మహిళా సంఘం గ్రూపులకు రుణాలు అందివ్వడంలో వంద శాతం టార్గెట్ పూర్తి చేయడం తో ఏ.పి.ఎం సురేష్ కుమార్,మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత,కార్యదర్శి సుష్మిత ను మంత్రి సీతక్క అభినందించి,వారికి మెమోంటో అందచేశారు. 2024- 25 అన్యువల్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ప్రగతి మండల సమాఖ్య ,బ్యాంక్ లింకేజీ ఆధ్వర్యంలో 680 గ్రూపులకు 30 కోట్ల రుణాలు ఇవ్వాల్సిన టార్గెట్ ఉండగా 53 కోట్ల రూపాయలు అందించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఏపీఎం సురేష్ కుమార్ తెలిపారు.కాగా ఈ అవార్డు కి కృషి చేసిన వివోఏ లకు,సిబ్బందికి పీడీ అభినందనలు తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారం

### పాలకుర్తి యం. ఎల్.యే.మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూరు..జూన్.15.మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు,పట్టణం. లోనీ.యం.ఎల్.ఏ..క్యాంప్ కార్యాలయం లో నియోజక వర్గం లోని ప్రజా సమస్య ల పై వచ్చిన వారి నుండి అర్జీ ల ను తీసుకొని తక్షణ మే,సంబధిత,అధికారుల తో మాట్లాడి సమస్యల ను పరిష్కరించిన పాలకుర్తి శాసన సభ్యురాలు.

## ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ



చిట్యాల, జూన్ 15 మేజర్ న్యూస్: దివంగత మాజీ సర్పం చ్ మాసు రాజయ్య జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం మండల కేంద్రం లోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాసు రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు మాసు రమేష్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా గెలుపొంది అనతి కాలంలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ తీర్చిద్దిన ఆయన సేవలు ఎల్లపుడు ఉంటాయని అన్నా రు. ఈ కార్యక్రమం లో మాసు రాకేష్, పుల్ల సతీష్ కుమార్, గురు కుంట్ల కిరణ్, రాజేందర్, కోడెల. మహేష్, గుండా దినేష్, టేకు సతీష్, మాటూరి లవన్, కట్కూరి సునీల్, గుర్రపు రాజేం దర్, అక్బర్ ఆసుపత్రి సిబ్బంది రాజేందర్, జెట్టి రాజన్న, బుచ్చన్న, అల్లకొండ సారయ్య, కుమార్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నల్లాల ఆన్ లైన్ సర్వేను వేగవంతం చేయాలి

### నర్సంపేట ఇన్చార్జి డిఎల్ పిఓ వేదవతి



చెన్నారావుపేట జూన్ 15 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలో మిషన్ భగీరథ నల్లాల ఆన్ లైన్ సర్వేను వేగవంతం చేయాలని నర్సంపేట ఇన్చార్జి డిఎల్ పిఓ వేదవతి అన్నారు. శనివారం ఆమె చెన్నారావుపేట, అమీనాబాద్ గ్రామాలలో జరుగుతున్న మిషన్ భగీరథ నల్లాల ఆన్ లైన్ సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాలలో నల్లాలకు సంబంధించిన ఆన్ లైన్ సర్వేను గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ప్లాస్టిక్ బాటిల్స్, కవర్స్ కిరాణం షాపులలో వినియోగించకుండా చూడాలని సూచించారు. అంతేకాక గ్రామాలలోని ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన అదేవిధంగా విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, చెన్నారావుపేట, అమీనాబాద్ గ్రామాల ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శు లు వికాస్, నిట్టు, పుల్లయ్యబోడు తండా పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మరిపెడ,జూన్ 15,మేజర్ న్యూస్(సూర్య): విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ, ప్రజలు, జంతువుల ప్రాణాలు రక్షించేందుకు అప్ర మత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ మహబూబాబాద్ టెక్నికల్ డి ఈ సునీత అన్నారు.శనివారం విద్యుత్శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద నివారణ వారోత్సవాల్లో భాగంగా మరిపెడ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందికి అలాగే గాలివారిగూడెం గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తగిన సూచనలు సూచించారు.దగ్గరలో కాని, మీ ఇంట్లోగాని, పొలాల వద్ద గాని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను మరియు తీగలను ముట్టుకోవద్దన్నారు.ముఖ్యంగా బట్టలు ఆరేసే దండెంలకు విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోండి, విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోండి, ఒక వేళ అలాంటి అతుకులున్న వైర్లను వెంటనే అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ తో సరి చేయించాలన్నారు. ఆరుబయట ఉన్న విద్యుత్ స్తంభాలను తాకావద్దని, పశువులను స్తంబాలకు కట్ట కూడదని,వర్షంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లవడవద్దని,మీ యొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ ఎడిఈ లోక్ నాద్ రెడ్డి,ఏఈ పావని ,సబ్ ఇంజనీర్ మహమూద్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్,లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మెన్లు,విద్యుత్ సిబ్బంది,పాల్గొన్నారు.



## తనపై దాడి చేసినవారిపై

## వెంటనే చర్యలు తీసుకోవాలి





నెల్లికుదురు జూన్ 15 మేజర్ న్యూస్(సూర్య) : మండలంలో నిబడి తండాకు చెందిన భూక్య శిరీష శనివారం తన ఇంటిలో ఉన్న ఇంకుడు గుంతలో ఉన్న నీటినితీసి రోడ్డుపై పారబోస్తున్న సమయంలో నా ఇంటిలోకి బిలావత్ బద్రి,అనిత,భూక్య వెన్నె ల అనే ముగ్గురు వ్యక్తులు తనను దుర్భాషలాడి,పుస్తెలతాడు తీసుకొనికొట్టారనితెలిపింది.వారి దాడిని తట్టుకోలేక నెల్లికుదురు పోలీస్ స్టేషన్లోఎస్త్సై క్రాంతి కిరణ్ కితనపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వర్షాలు కురవాలని గ్రామదేవతకు పూజలు



గీసుగొండ జూన్15 మేజర్ న్యూస్: సూర్య మండలం లోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయికి వర్షాలు పడాలని యువత గ్రామ ప్రజలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రంలో రైతులు విత్తనాలు పెట్టి వర్షాలకు ఎదురుచూస్తున్నారని, వర్షాలు సకాలంలో పడి రైతులకు మేలు జరగాలని గ్రామ దేవతకు పూజలు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో గోపీచంద్, నాగరాజు,యువత తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి జ్ఞాపకార్థం అనాధ ఆశ్రమంకు రూ.10 వేలు అందజేత



చెన్నారావుపేట జూన్16 (సూర్య మేజర్ న్యూస్): కుమారుడి జ్ఞాపకార్థం కన్న తండ్రి అనాధ ఆశ్రమానికి రూ.10 వేలను విరాళంగా అందజేశాడు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన ఇందూరి రాజు తన చిన్న కుమారుడు రిత్విక్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అతని జ్ఞాపకార్థకంగా మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ (సంజీవని అనాధాశ్రమం)కు శనివారం రూ.10 వేలను విరాళంగా అందించాడు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, అమ్మిరెడ్డి కర్ణాకర్, రాగిరి కమలాకర్, తప్పెట కోటేశ్వర్ రాజ్, కడిదెల రాజ్ కుమార్, తప్పెట అఖిల్, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీల్లో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కలిపించండి

**కాంటాక్ట్,ఔట్ సోర్సింగ్ ,బిల్ కలెక్టర్ , కంప్యూటర్ ఆపరేటర్ ,లు ఆవేదన..**

**యం.ఎల్.ఏ..మామిడాల.యశశ్వినిరెడ్డి కి వినతిపత్రం**



తొర్రూరు.జూన్.15.మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మరియు తెలంగాణ రాష్ట్రం లో గత 20సంవత్సరం ల నుండి గ్రామ పంచాయతీ ల లో మరియు మున్సిపాలిటీ గా అభి వృద్ధి చెందిన మేము కాంటాక్ట్ మరియు అవుట్సోర్సింగ్,బిలుకలెక్టర్,కంప్యూటర్ ఆపరే టర్లుగా పనిచేస్తూ ప్రభుత్వం ఏ పని అప్ప చెప్పిన చేస్తూ ,ప్రభుత్వ పథకాల ను అమలు పర్చడం లో ఇల్లు ఇల్లు తిరుగుతూ,ఇంటి పన్నులు నల్లా బిల్లులు వసూలు చేస్తూ మున్సిపాలిటీ ల లో కీలక పాత్ర పోషిస్తున్న మాకు చాలి చాలని జీతాల తో జీవనం సాగిస్తున్నము.ఇప్పుడు వి.ఆర్ వో,వి.ఆర్.ఏ ల కు వార్డ్ఆఫీసర్ లు గా నియమించి వారి చే బిల్లు ల వసూలు బాధ్యతలు వారికి అప్ప గించినారు .కావున దయామయి లైన మీరు మా యందు దయ ఉంచి మా సమస్య పరిష్కరించ గలరని మా యొక్క విన్నపం.

## అనాథ పిల్లలకు బొల్లం శివ అండ




గీసుగొండ జూన్15 మేజర్ న్యూస్(సూర్య) తల్లి తండ్రి లేని పేద పిల్లలని మానవతా దృక్పథంతో చేరదీసి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారిని స్కూల్లో చేర్పించి గొప్ప మనసు చాటుకున్నారు ధర్మారంకు చెందిన బొల్లం శివ. మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన తల్లితండ్రులు లేని ఇద్దరు పిల్లలు సాయి అద్విత్, శ్రీ శాన్వి ఇద్దరు అమ్మమ్మ జ్యోతి వద్ద ఉంటున్నారు.వారి పరిస్థితిని చూసి బొల్లం శివ కాశిబుగ్గలోని నేషనల్ హైస్కూల్ లో చేర్పించి,ఇతర ఖర్చుల కోసం పదివేల రూపాయలు పాఠశాల చైర్మన్ దులం పవన్ కు అందచేశారు.

# ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే

తొర్రూరు.జూన్ 15.మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు,మండలం.హరిపిరాల గ్రామ జెడ్. పి.హెచ్.యస్ హై స్కూల్ ఆచార్య జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమం.లో ముఖ్య అతిది గా మామిడాల.యశ్విని రెడ్డి ,పాల్గొని విద్యార్థుల కు దుస్తులు పుస్తకాలు పంపిణీ, చేసినారు.యా.ఎల్.యే .మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో పాఠశాల ప్రారంభ మైన రోజే పిల్లల కు దుస్తులు పుస్తకాలు పంపిణీ చేయెడం కాంగ్రెస్ ప్రభుత్వం న కే దక్కు,తుందన్నారు.పాఠశాల ల లోమెరుగైన సౌకర్యాల కల్పన కోసం అమ్మ ఆదర్శ కమిటీ లు ఏర్పాటు చేశాం.రాష్ట్ర ప్రభుత్వం త్వర లోనే విద్య కమీషన్






ఏర్పాటు చేస్తున్నట్లు ,తెలిపినారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగం లో సమూల మార్పులు చేయ బోతున్నట్లు తెలిపినారు.విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ల లో చేరే విధంగా , ఉపాధ్యాయు లు బడిబాట కార్య క్రమం లొ విధ్యార్థుల తల్లి తండ్రులు ను కలిసి బడి లొ చేర్పించే విధం గా కృషి చెయ్యాలని అన్నారు.కార్యక్రమం లోయా.ఎల్.యే.వెంటప్రజా ప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు,గ్రామ అధికారులు,యూత్ నాయకులు,సోషల్ మీడియా,సభ్యులు,విద్యార్థి విద్యార్థులు,తల్లి తండ్రులు పాల్గొన్నారు

# చేపపిల్లల పంపిణీలో నష్టపోతున్న మత్స్యకారులు

**పంపిణిలో చేతివాటం చూపుతున్నదళారులు**

**చేపలకు బదులు నగదు పంపిణీ చేయాలంటున్న మత్స్యకారులు**

తొర్రూరు జూన్ 15 మేజర్ న్యూస్(సూర్య): గత రాష్ట్ర ప్రభుత్వంవివిధ వృత్తిదారుల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. దానిలో భాగంగానే మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీకార్యక్రమాన్ని 2016 నుండిఅమలు చేశారనిమత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులుపిల్లి నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని గుర్తూరుగ్రామంలోని చెరువుకుపంపిణీ చేసే చేప పిల్లలకు బదులుగానగదు పంపిణీ చేయాలని గంగపుత్ర సంఘ పెద్దలు ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ తో మత్స్యసంపద పెరిగి మత్స్యకారులు అభివృద్ధి చెందుతారని భావించారు. కానీమత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకుమేలు రకం చేప పిల్లల పంపిణీ సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం కాంట్రాక్టర్లకు అప్పగించడంతో కాం ట్రాక్టర్లుజూలైలో చెరువులలోకి నీరు చేర సమయంలో కాకుండా అక్టోబర్ నెలలోసరఫరా చేయడంతో మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లతోందని వాపోయారు. చెరువులలో పోసే మేలు రకం చేప పిల్లలు ఏడు నుంచి 8 నెలల



మధ్యలోనే పూర్తిగా ఎదిగిమత్స్యకారులకుప్రయోజనం చేకూరేదని అన్నారు. దళారుల కారణంగా మేలురకంచేపలు రావడంలేదనిప్రభుత్వం దినిని గుర్తించి జిల్లామత్స్య సహకార సంఘాలకునగదు రూపంలో చేయూత నందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలోగంగపుత్ర సంఘగ్రామ ప్రధాన కార్య దర్శి సింగరం శ్రీనివాస్,గ్రామ మాజీ సర్పంచ్ సిగరం కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షులుసింగరం శ్రీనివాస్,డైరెక్టర్లు రామనర్సయ్య ,దశరథం ,సింగరంకిరణ్ కుమార్, కొత్తూరు ఐలయ్య,సింగరం కర్ణాకర్, సంపత్ తదితరులు ఉన్నారు.

# జీపీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




**వేతనాలు చెల్లించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం**

**సిఐటియు నేతలు చాగంటి వెంకటయ్య, కుంట ఉపెందర్**

**సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జీపీ వర్కర్ల ధర్నా**

మహబూబాబాద్, రూరల్, జూన్ 15,మేజర్ న్యూస్ (సూర్య): 18 నెలలుగా గ్రామపంచాయితీ సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం దారుణమని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు. శనివారం గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామపంచాయితీలల్లో గత 18 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతనాల విడుదల పట్ల ప్రభుత్వం స్పందించింక పోతే వివిధ రూపాల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయా లని, పిఆర్సీ పరిధిలోకి పంచాయితీ సిబ్బందిని తేవాలని, గత సమ్మె సంద ర్భం గా విడుదల చేసిన సర్క్యూలర్ లోని అంశాలకు విధి విధానాలు ప్రకటిం చి అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేరుతో ఉన్న గుర్తింపు కార్డు లు రద్దు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అనంతరం డిపీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగ న్న యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, సుధాకర్, మొయినుద్దీన్, లతీఫ్, వెంకన్న, యాకయ్య, జాన్ మియా, కనకలక్ష్మి, శిరీష, చంద్రకళ, వెంకటేశ్వర్లు, సురేష్, వీరన్న, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

# తాటి చెట్లు తొలగించిన వారిపై

# చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి



### బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

### తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం

హనుమకొండ, జూన్ 15 ,మేజర్ న్యూస్: గీత కార్మికుల జీవనోపాది అయిన తాటి, ఈత చెట్లను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని గీతా కార్మికులకు తగిన న్యాయం చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక గీతా కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో గీతా కార్మికులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో చెట్లు తొలగించిన వారిపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో పట్టేదారు రాశెట్టి లక్ష్మారెడ్డి తన పొలంలో గల ప్రస్తుతం కల్లు పారే సుమారు 30 తాటి, ఈత చెట్లను గురువారం అతని కౌలుదారుడైన తోట సదయ్యతో కలిసి జెసిబి సహాయం తో తొలగించడం జరిగిందని, దీనితో పాటు మరో 30 చెట్లు నిర్వీర్యం అయ్యేలా వాటి అడుగుభాగాలు , వేర్లు కనబడేలా జెసిబి సహాయంతో మట్టిని తీసివేయడం జరిగిందని తెలిపారు. గీత కార్మికుల కు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రభుత్వ అనుమతి లేకుండా గీతా కార్మికుల వృత్తి పై దెబ్బతీసే చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి గీతా కార్మికులకు, సహకార సంఘానికి న్యాయం జరిగేలా చూడాలని స్థానిక పోలీస్ సిఐ, ఎక్సైజ్ సీఐ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇటువంటి చర్యలో పునారవృతం కాకుండా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వం జీవో ప్రకారం గీత కార్మిక సొసైటీలకు 5 ఎకరాల స్థలం కేటాయిస్తూ, ద్విచక్ర




వాహనాలు, సేఫ్టీ మోకులు అందించి, మెడికల్ నిబంధన ఎత్తివేయాలని ఈ సందర్భంగా శ్రీనివాస గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం బిక్షపతి గౌడ్, మండల అధ్యక్షుడు కన్నయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం రంజిత్ గౌడ్, గోపా మండల అధ్యక్ష కార్యదర్శులు పొగాకుల సంతోష్ గౌడ్, పడాల భాస్కర్ గౌడ్, ఆత్మకూరు సొసైటీఅధ్యక్షుడు విలాసాగరపు స్వామి, కార్యదర్శి గుర్రం ప్రభాకర్, ఏరుకొండ పైడి, భయగాని రమేష్, ఏరుకొండ భాస్కర్, బూర రవీందర్, పోకల రాజు, ఆరేలి మోహన్ రాజ్, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల జాడ ఎక్కడ...?

### రైతులకు అందుబాటులో ఉండని వ్యవసాయ విస్తరణ అధికారులు..

### అధికారులపై అన్నదాతలు ఆగ్రహం

పరకాల రూరల్ జూన్ 15 మేజర్ న్యూస్: పరకాల నడికుడ మండలాల్లోని గ్రామాలలో అన్నదాతలకు అండగా ఉండవలసిన సమయంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు చూస్తామంటే వ్యవసాయ విస్తరణ అధికారుల జాడ కరువైంది. గ్రామాలలో ఏర్పాటుచేసిన రైతు వేదికల వద్దకు చుట్టూ



చూపులా సమయపాలన పాటించకుండా ఏదో సమయానికి ఏదో ఒక రోజు వచ్చి వెళ్తున్నారని రైతులకు అందుబాటులో ఉండడం లేదు అని పలు గ్రామాల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూములు చదును చేస్తూ విత్తనాలు వేసే సమయంలో అన్నదాతలకు సలహాలు సూచనలు ఇస్తూ ఉండవలసిన గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండకపోవడంపై రైతులు మండిపడుతున్నారు. గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నారా. లేక నిర్లక్ష్యం చేస్తున్నారా. రైతులకు అందుబాటులో ఉంటున్నారా. అని పరిశీలించే డివిజన్ మండల వ్యవసాయ శాఖ అధికారులే కరువయ్యారు . సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులపై చర్యలు చేపట్టాలని గ్రామాలలో అన్నదాతలకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు.. .ఉమ్మడి పరకాల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ను వివరణ కోరగా.. గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రైతులకు అందుబాటులో ఉంటూ తగు సూచనలు ఇస్తూ వ్యవసాయ భూముల వద్దనే ఉండాలని అన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతు వేదిక నందు ఉండాలని సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా ఎవరు వ్యవహరించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన నాగుర్ల



పరకాల రూరల్ జూన్ 15 మేజర్ న్యూస్: నడి కూడ మండలం నర్సక్క పల్లి గ్రామం ముద్దుబిడ్డ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగూర్ల వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వీరితోపాటు కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుత మరియు భవిష్యత్తు రాజకీయాల గురించి కెసిఆర్ వీరితో చర్చించారు. రాష్ట్ర నాయకులు ఎవరు అధైర్య పడకండి, ఖచ్చితంగా రాష్ట్రంలో రాబోయేది మన ప్రభుత్వమేనని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. పార్టీ కోసం పని చేసినటువంటి వారికి పార్టీలో సమూచిత స్థానం ఉంటుందని అన్నారు.

## రూ. 10 వేల ఆర్థిక సహాయం చేసి పాఠశాలలో చేర్పించిన బొల్లం శివ

వరంగల్ జూన్ 15 (సూర్య మేజర్ న్యూస్): దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రి లేని ఇద్దరు పిల్లలు సాయి అద్విత్, శ్రీశాన్వి ఇద్దరు అమ్మమ్మ ఓల్ల జ్యోతి దగ్గర నివాసం ఉంటున్నారు. వారిని బొల్లం శివ చేరదీసి కాశిబుగ్గలోని నేషనల్ హైస్కూల్ చైర్మన్ దూలం పవన్ తో సిలువేరు శ్రీను సహాయంతో కలిసి మాట్లాడి పిల్లలకి అడ్మిషన్స్ ఫీజు లేకుండా చేర్పించడం జరిగింది. బొల్లం శివ గొప్ప మనసుతో ఇద్దరు పిల్లలకు సరిపడు బుక్స్, యూనిఫామ్ లకు సరిపడా డబ్బులు రూ.10 వేలు స్కూలు కరస్పాండెంట్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనుగాల బాబు, సిలువేరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రమేష్‌కు ఘన సన్మానం



నెక్కొండ జూన్ 15 మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పాటుపడుతున్న గడ్డం రమేష్ సేవలను గుర్తించిన అంతర్జాతీయ మానవ హక్కుల సమాఖ్య శనివారం విశిష్ట సేవా పురస్కారం అవార్డు ప్రకటించిన నేపథ్యంలో శనివారం బి ఆర్ ఎస్ నాయకులు నెక్కొండలో ఘనంగా సన్మానించారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన మానవ హక్కుల సమాఖ్య జాతీయ సమావేశం లో రమేష్ కు ఈ పురస్కారాన్ని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు జన్ను అనిల్ కుమార్ ప్రధానం చేశారు,బాల్య వివాహాలు నిర్మూలనలో,బాలలను పనిలో కాకుండా బడిలో ఉంచాలని ప్రచారం చేస్తున్న రమేష్ ను సన్మానించడం ఆనందంగా ఉందనీ ఎకౌంటు సొసైటీ చైర్మన్ మారం రాము మాజీ చైర్మన్ కుమార్ రెడ్డి రవీందర్ రెడ్డిలు అన్నారు. రమేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేసి బడుగు బలహీన వర్గాలు దళితుల సంక్షేమానికి పాటుపడాలని ,తద్వారా మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఈదునూరి వెంకన్న,దేవనబోయిన వీరభద్రయ్య , ఈదునూరి యాకయ్య , ముడుసు కొమ్మాలు , ఈదునూరి రవి , తడుగుల జనార్ధన్ , గుగులోత్ బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల చర్యలను విఫలం చేసిన పోలీసులు



## మందుపాతరాలు అమరుస్తుండగా

## ఒక డిప్యూటీ దళ కమాండర్, సభ్యుల అరెస్టు

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 15 (మేజర్ న్యూస్): మావోయిస్టుల భారీ కుట్రను భగ్నం చేయడమే కాకుండా డిప్యూటీ దళ కమాండర్, మలేషియా సభ్యులను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన శనివారం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ శబరిష్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న మధ్యాహ్న సమయంలో తెలంగాణ- ఛత్తీస్గడ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం తడపాల అటవీ ప్రాంతంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన వెంకటాపురం- వాజేడు ఏరియా కమిటీ, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన సిపిఐ మావోయిస్టులు, మిలిషియా సభ్యులు కలిసి కర్రెగుటలపై వారి గెరిల్లా బేస్ ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రజలను, పోలీసులు అటవీ ప్రాతంలోకి రాకుండా వారిని చంపాలనే ఉద్దేశ్యంతో కాలిబాటలా వెంబడి మందుపాతరాలు అమరుస్తున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో తడపాల గ్రామానికి వెళ్లే కాలిబాట దారిలో మందుపాతరలను అమరుస్తుండగా కొంతమంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు, సభ్యులు, మిలిషియా సభ్యులు పోలీసులను చూసి అక్కడి నుంచి పారిపోతుండగా పోలీసులు ఇద్దరు మహిళలు, నలుగురు మగ వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి ఒక డిబిబిఎల్ తుపాకి, నాలుగు కిట్ బ్యాగులు, రెండు వాకి టాకీలు, ప్రేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతాతో పాటు ఇద్దరు దళ సభ్యులు, ముగ్గురు మిలిషియా సభ్యులు ఉన్నారు. వారు మందుపాతరలను అమర్చడానికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు విజయవంతంగా అడ్డుకున్నారు. పోలీసులు అదుపు తీసుకున్న వారిలో వాజేడు-వెంకటాపురం ఏరియా కమిటీ దళ డిప్యుటీ కమాండర్ కారం బుద్రి, ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, సోడి విజయ్, బెటాలియన్ సభ్యుడు అసోడి విజయ్, మలేషియా సభ్యులు కుడం దస్రు, సోడి ఉర్ర, మడకం బీమా ఉన్నారు. వీరు ఇప్పటికే పలు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలలో, పలురకాల విధ్వంసకర సంఘటనలలో పాల్గొనడంతో ఒక్కొక్కరిపై ఐదు నుండి ఆరు కేసుల వరకు ఉన్నాయని ఎస్పీ వివరించారు. కాగా ఇకనైనా మావోయిస్టులు జనజీవన ప్రవంతిలో కలవాలని ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ కోరారు. ఈ సమావేశంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామి దేవస్థానములో

## అల్పాహార ప్రసాదం వితరణ

తొర్రూరు జూన్.15 మేజర్ యూస్ (సూర్య): శ్రీ వేం కటేశ్వర స్వామి దేవస్థానం తొర్రూర్ లో శాశ్వత శనివారం అల్పాహార ప్రసాద కైంకర్య సేవలో భాగంగా ఈ శనివారం శ్రీ వేం కటేశ్వర స్వామి దేవస్థానం, వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, గీతా గార్ల 50 వ వివాహ అమృతో త్సవ సందర్భంగ, (వీరి గోత్రం ఉప్పునీల) అల్పాహార ప్రసాదం వితరణ చేశారు .ఈ సందర్భంగా వీరి గోత్రనామాలచే ఆలయ అర్చకులు అర్చన,చేసి,ఆశీర్వచనం అందజేశారు. తదుపరి అల్పాహార ప్రసాదం భక్తులకు వితరణ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి విక్రం రెడ్డి , ప్రీతి విశ్వేశ్వర్ రెడ్డి , బోనగిరి. జ్యోతి శంకర్ ,చలువాది సత్యనారాయణ , రేగురి వెంకన్న , నాళ్ల అనసూయ కృష్ణమూర్తి, ప్రతాపని. వెంకటేశ్వర్లు, ప్రసూన .ఉపేందర్ రావు, డాక్టర్ .ఎస్ శోభ, రామ నరసయ్య , డాక్టర్ అనిల్ కుమార్, భూక్య. మల్యాల.వెంకటేశ్వరరావు , ఇమ్మడి .గీతా రాంబాబు, అనుమాండ్ల .దేవేందర్ రెడ్డి , ఎండి యాకూబ్, పెరుమాళ్ళ .రమేష్, నాళ్ల .శ్రీనివాస్ , ధారా. శివప్రసాద్ , గుండ. మధు, వేద .వెంకటేశ్వర్లు , వెంపటి .రమేష్, డాక్టర్. జిలుకర .రమేష్ లయన్ .ముదిరెడ్డి. రమణారెడ్డి , బోనగిరి. వేణు ,దొడ్డ .రఘు , దొడ్డ శ్రీనివాస్, రామగిరి. భాష్కరా చారీ, చింత. కృష్ణమూర్తి ,సందీప్, భక్తులు ,వికాస్ తరంగిణి, సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదం, అల్పాహార ప్రసాదం తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు .ఓం నమో వెంకటేశాయ .

## అధిక ఫీజులని వెంటనే నియంత్రించాలి : సిపిఎం డిమాండ్



జనగామ జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: ప్రైవేటు పాఠశాలల్లో కాలేజీలలో తమ ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న అధిక ఫీజులని వెంటనే నియంత్రించాలని, విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సిపిఎం పార్టీ జనగామ జిల్లా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రమైన జనగామలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలనే డిమాండ్ తో స్థానిక సిపిఎం కార్యాల యంలో ఏర్పాటు చేసిన పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.


## ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై ఎంఈఓకు వినతిపత్రం

### -బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు కృష్ణమూర్తి



వెంకటాపూర్(రామప్ప) జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపూర్ మం డలంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి చాత రాజు విక్రాంత్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు ప్రైవేట్ పాఠశాలల సమ స్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్లో జరుగుతున్నటువంటి అధిక ఫీజులు వసూళ్లను అరికట్టడానికి ప్రతి స్కూల్లో ఫీజుల పట్టికను నోటీసు బోర్డులో ఉండేల చూసుకోవాలని, స్కూల్లో ఉన్న మౌళిక వసతుల గురించి, అదేవిధంగా బీఈడీ విద్యార్హత కలిగిన టీచర్లను మాత్రమే తీసుకోవాలని, ప్రైవేట్ స్కూళ్లలో బుక్స్, మరియు స్టేషనరీ, యూనిఫామ్స్ అమ్మకూడదని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల బీజేవైఎం నాయ కులు వినోద్ కుమార్, అనిల్,సునీలు,సంతోష్, వరప్రసాద్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



స్టేషన్ ఘనపూర్, జూన్15,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్యను నియోజకవర్గ బీఆర్ ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.గతం నుంచి ఇప్పటి వరకు బీఆర్ ఎస్ పార్టీబలోపేతానికి కృషి చేస్తున్న తమకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగు ప్రాధాన్యత కల్పించాలని ఆయనను కోరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ జ్యోతి కుమార్, రాజారపు జోసెఫ్, దిండిగాల వెంకన్న, మలిపెద్ది మధుసూదన్ రెడ్డి రాజారపు బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం వద్ద జీపీ కార్మికుల ధర్నా



స్టేషన్ ఘనపూర్, జూన్ 15, మేజర్ న్యూస్(సూర్య): రెండు నెలలుగా తమ జీతాలు రావడం లేదని వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది శనివారం స్థానిక ఎంపీడీవో కార్యలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు జీతాలు రాలేదని పంచాయతి కార్యదర్శిని జీతం గురించి అడిగితే మేము రాసి పంపించాము అవి వచ్చినప్పుడు తీసుకోవాలని ఆయన అనడం జరిగిందన్నారు.ధర్నాలు చేస్తే తమను పనిలోంచి తీసివేసి వేరే వాళ్ళను పనిలో పెట్టుకుంటామని బెదిరిస్తున్నారని వాపోయారు. తాము గత 20 సంవత్సరాలుగా జీపీలో పని చేస్తున్నామన్నారు.ఈ విషయం గురించి ప్రత్యేకాధికారి ఆర్డీవో ను అడుగితే జీతాల గురించి ఎస్టీఓకు రాసిపంపించాము అవి పడ్డప్పుడే తీసుకోవాలని ధర్నాలు చేస్తే తమని పని నుంచి తీసివేస్తామని అనడం జరిగిందన్నారు.అసలే చాలీచాలని జీతంతో ఇల్లు గడవడమే కష్టంగా ఉందని రెండు నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

### డీపీవో కు లెటర్ పంపించాము

జీపీ కార్మికుల సమస్యపై ఆర్డీవో ను వివరణ కోరగా జీపీ కార్మికుల జీతాలు పెంచాలన్న జీతాలు ఇవ్వాలన్న ప్రత్యేకాధికారికి అధికారం లేదని అది ప్రభుత్వ పాలసీ అని ఆర్డీవో డిఎస్ వెంకన్న తెలిపారు. వారి జీతాల గురించి ఎస్టీఓ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అలాగే డీపీవోకు లెటర్ పంపించడం జరిగిందని ఆయన వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల అధ్యక్షుడు బోసు రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షుడు కుంభం రాజు,సింగపురం చంద్ర మౌళి,నీల శ్రీను,నక్క శ్రీను,ఎడ్ల రాజు,సింగపురం వెంకటయ్య,స్వరూప,సారయ్య,ప్రమోద్, మేడ కోమల,పొన్నం రమేష్,పులి గజేందర్,భైరపాక విజయ్,సింగపురం వెంకటస్వామి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 25 ఏళ్ల అనంతరం కలయిక

### ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ



గణపురం జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య: చిరునవ్వులు, ఆత్మీయ పలకరింపులు.. గురువుల సన్మానాలకు హనుమకొండలోని ఎస్ వీ ఫంక్షన్ హాల్ వేదికైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ విజ్ఞానజ్యోతి విద్యాలయంలో 1998, 1999 సంవత్సరాల్లో పదోతరగతి కలిసి చదువుకున్న రెండు బ్యాచ్ ల విద్యార్థుల సమ్మేళనం శనివారం ఎంతో ఆత్మీయంగా జరిగింది. 25 ఏళ్ల తర్వాత కలవడంతో ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కొందరు అమెరికాలో సెటిల్ అయ్యామని, మరికొందరు తమ పిల్లలను బాగా చదివిస్తున్నామని, పలువురు సొంత వ్యాపారాలు చేస్తున్నామంటూ తమ అనుభూతులను పంచుకున్నారు. గురువులు నర్సింగరావు, దేవేందర్ రావు, మల్లయ్య, బొజ్జ సురేందర్, సురేందర్, చక్రధర్, సుధాకర్, సూర్యనారాయణ, లక్ష్మారెడ్డి, యాదగిరి (గణపురం మండల కేంద్రంలో ఫ్రొబెల్ పాఠశాల కరస్పాండెంట్) లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. గురువులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. నాడు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన నర్సింగరావు పాఠశాల ఆవిర్భావానికి పడిన కష్టాలు వివరించారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్య బోధించామని



తెలిపారు. మనశ్శాంతిగా ఉండాలని తన ప్రసంగంలో సూచనలు చేశారు. బొజ్జ సురేందర్ మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా పూర్వ విద్యార్థుల సమ్మేళనాల జరిగాయని, నిర్వహణకు తాను ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. నాడు పాఠశాలలో విద్యార్థులకు చాలా విలువలు నేర్పించామని, అందుకు విద్యార్థుల ఎదుగుదలే నిదర్శనమని చెప్పారు. దేవేందర్ రావు మాట్లాడుతూ పాఠశాల ఏర్పాటుకు ఎంతో శ్రమించామని, నాడు నక్సల్స్ తో, ఆర్థిక ఇబ్బందులు భరిస్తూ పాఠశాల కొనసాగించామని తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో ఏడాది పాటు బోధించానని, అది తనకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం రావడానికి ఉపకరించిందని తెలిపారు. సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు విలువల కూడిన విద్య నేర్పిందో.. తనకు ఉద్యోగ అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఈ పాఠశాలలో పని చేసి తాను కూడా ఎంతో నేర్చుకున్నారు. తొలుత తల్లిదండ్రులు, ఆతర్వాత గురువులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఒకరికొకరు సహకరించుకోవాలని సూచన చేశారు. యాదగిరి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. తాను గణపురం మండల కేంద్రంలో ఫ్రొబెల్ పాఠశాల ఏర్పాటుకు సహకారం అయ్యిందని తెలిపారు. చక్రధర్ మాట్లాడుతూ పాఠశాల తన వంటి ఉపాధ్యాయులకు కూడా పాఠశాల అని చెప్పారు. నాడు పాఠశాల యాజమాన్యం తమకు ఎంతో సహకరించిందని తెలిపారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

### దోపిడీని పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య:ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలనిఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు పలుమార్లు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి స్పందన లేదని ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యాలు విచ్చలవిడిగా పేద విద్యార్థుల నుండి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.



తక్షణమే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల సిబ్బంది, విద్యార్థులను అభినందించిన కలెక్టర్

చిట్యాల, జూన్ 15 మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన చిట్యాల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రాలు అభినందించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కలెక్టర్ భవేస్ మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఉడుత అజయ్ కుమార్ 978 మార్కులు, ప్రథమ సంవత్సరంలో జి మాధురి 463 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచినందుకు వారిని అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం వారికి కళాశాల ప్రిన్సిపల్






శరదృతి లెక్చరర్లు విద్యా బోధనతో రాణించారని పేర్కొన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు.

## చెన్నారావుపేటలో వయోవృద్ధుల ర్యాలీ



చెన్నారావుపేట జూన్ 15 (సూర్య మేజర్ న్యూస్): ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో వయోవృద్ధులు శనివారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో వయోవృద్ధులను చిన్న చూపు చూడకూడదన్నారు. అందరితో సమానంగా గౌరవించాలని సూచించారు. వయోవృద్ధులను ఎవరైనా వేధిస్తే చట్టం ప్రకారంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ఈగ సత్యనారాయణ, వరంగంటి కుమార స్వామి, మల్లయ్య, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, కాసుల నరసింహచారి, పత్తి సంజీవరెడ్డి, తాళ్లపెల్లి కొమ్మాలు, పరకాల కొమురయ్య, శ్రీ రామోజీ ఉపేంద్ర చారి, కోరె కట్టయ్య, నరసయ్య, నరసింహారాములు, దొనికెల వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిఘంటువుల పంపిణీ



స్టేషన్ ఘనపూర్,జూన్15,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామానికి చెందిన వికాసతరంగిణి కన్వీనర్, లయన్స్ క్లబ్ సభ్యులు వి.తిరుమల శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో30 మంది విద్యార్థులకు నిఘంటువులు(డిక్షనరీలు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పించిందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కుసుమ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డర్ర సునీతను కలిసి పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్

వెంకటాపురం నూగూరు జూన్ 15 సూర్య మేజర్ న్యూస్: డర్ర సునీత కుటుంబానికి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్అన్నారు వెంకటాపురం మండల పరిధిలోని చొక్కాల గ్రామానికి చెందిన నిరుపేద మహిళ డర్రా సునీత ప్రమాదవశాత్తు బాంబు పేలిన ఘటనలో తన ఎడమ కాలును కోల్పోయింది భద్రాచలం హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆమెను మండలకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమెకుటుంబానికి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీలు సకాలంలో అందేలా కృషి చేస్తామని మాట ఇచ్చారు. ఇలాంటి పరిస్థితిలోనే ధైర్యంగా ఉండాలని ఆమె త్వరగా కోలు కోవాలని ఇంటి తిరిగి రావాలని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వినాయక రావు నాని పాల్గొన్నారు.



# కలెక్టర్ భవేష్ మిశ్రా బదిలీ కొత్త కలెక్టర్‌గా రాహుల్ శర్మ



భూపాలపల్లి టౌన్ జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను బదిలీ చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జిల్లాకు నూతన కలెక్టర్ గా నియమితులైన రాహుల్ శర్మ నేడు ఆదివారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

# ములుగు జిల్లా నూతన కలెక్టర్ దివాకర

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బదిలీతో కొత్త కలెక్టర్ రాక



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 15 (మేజర్ న్యూస్) : ప్రభుత్వం శనివారం విడుదల చేసిన బదిలీ ఉత్తర్వులలో ములుగు జిల్లా నూతన కలెక్టర్ గా దివాకర కు పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి బదిలీ కాగా జగిత్యాలలో అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) పనిచేస్తున్న దివాకర ను ప్రభుత్వం ములుగు జిల్లాకు బదిలీ చేసింది.

# 19న వాహన విడి పరికరాలకు వేలం

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 15 : మేజర్ న్యూస్ : ఈనెల 19 బుధవారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా పోలీస్ శాఖకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేలంలో ప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చని, ఈ వేలం 19వ తేది బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని వేలంలో పాల్గొనేవారు తమ ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పాటు, రూ.3000 రుసుము చెల్లించాలని, కొనుగోలు చేయని వారి రుసుము తిరిగి చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. వేలం గురించి మరిన్ని వివరాలకు అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని ఎంటీఓ కిరణ్ ను 8712658170 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం



### రైతుల సూచనలను ప్రభుత్వానికి తెలియపరుస్తాం

### అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 15 మేజర్ న్యూస్: గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూసేకరణ పై రైతులు ఎలాంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూసేకరణ పై టేకుమట్ల,చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమా వేశం నిర్వహించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధికి రహదారులు ఏర్పాటు అత్యంత అవసరమని గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతుల నుండి భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. భూసేకరణ విషయంలో రైతుల సలహాలు, సూచనలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నామని అందుకోసమే రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు.ప్రాజెక్ట్ ల నిర్మాణం కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అభీష్టం ప్రకారమే భూసేకరణ చేస్తామని అన్నారు. 350 ఎకరాలు 35 కిలో మీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు సేకరణ చేయాల్సి ఉందని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉపరితల ఘనులు కోసం భూసేకరణ జరిపామని ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగలేదని రైతుల సూచనలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.రైతుల అంగీకారంతో భూ సేకరణ విషయం లో భూముల ధరలు, భూముల పట్టాలలో తప్పులు, కొంతమందికి పట్టాలు లేకపోవడం లాంటి విషయంలో ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని తెలిపారు. రైతులు తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్ట పరిహారం అందిస్తామని అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, నేషనల్ హైవే అధికారులు, మూడు మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### జెడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి

టేకుముట్ల జూన్ 15 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని జడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి శనివారం అన్నారు. ఈ సందర్భంగా జెడ్ పి ఎస్ ఎస్ టేకుమట్ల పాఠశాలలో పాఠ్యపుస్తకాలు దుస్తులు జడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోఇంగ్లీష్ తెలుగు మీడియంలో విద్యాబోధన అందించడం జరుగుతుందని,ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులుప్రభుత్వం కల్పించే ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి విద్యార్థిఒక లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించితే భవిష్యత్తులో మంచి మేధావులుగా తయారవుతారనిఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యకు దీటుగా విద్య బోధన చేయడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అడ్మిషన్ చేయించాలని జడ్పీటిసి పులి తిరపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి ఎస్ ఎస్ వర్షాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం

స్టేషన్ ఘనపూర్, జూన్15,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలంకేంద్రంలోని గుట్టపై గల శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి శనివారం వార కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించచారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకించారు.అనంతరం భీమారం వాస్తవ్యులు కొత్త సమ్మిరెడ్డి సుజాత దంపతుల సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మి ప్రసన్న, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ , సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

